అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

సాక్షి, నెట్‌వర్క్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సమన్యాయం అందించాలనే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని రచన చేశారన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

➪ కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, కౌన్సిలర్లు భానునాయక్, మాస్టర్ శ్రీనివాస్, బాలేష్ తదితరులు ఉన్నారు.

➪ మాగనూర్ మండలంలోని బైరంపల్లి ప్రాథమిక పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం జిల్లా నాయకులు నారాయణ, ప్రధానోపాధ్యాయుడు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

➪ నర్వ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గుడిసె వెంకటయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దింటి ఆంజనేయులు,


కోస్గిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎనుముల తిరుపతిరెడ్డి

డా.వీణావతి, శంకర్ కురుమూర్తి, నర్సింహ, చెన్నయ్యసాగర్, మహేశ్వర్‌రెడ్డి, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

➪ మరికల్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిట్టెం అభిజయ్‌రెడ్డి, సూర్యమోహన్‌రెడ్డి, బసంత్, గోపాల్, హరీష్, వీరన్న, రామస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

➪ ధన్వాడ మండల కేంద్రం, గోటూర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజు, వెంకటేష్, కేశయ్య, రాజ్‌కుమార్, బాలరాజ్, ప్రభాకర్, కాజన్నగౌడ్, రాము, కృష్ణయ్య, రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

➪ దామరగిద్దలోని అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజనం సంఘం అధ్యక్షుడు అశోక్, మహేష్, అశోక్, లాలు, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

➪ మద్దూరు పాతబస్టాండ్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్, బస్వరాజ్, నారాయణ, చిన్నయ్య, పోన్నయ్య, వెంకటప్ప, గోపాల్‌గౌడ్, భీములు, రామాచారి, గోవిందు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


కాన్‌కుర్తిలో..


గోటూర్‌లో..


నర్వలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన

మద్దూరు: వ్యవసాయ చట్టాలపై జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దోరేపల్లి రైతువేదికలో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కౌన్సిలర్ లక్ష్మీపదిగండు, అసిస్టెంట్ డిఫెన్స్ నాగేశ్వరి విత్తనాల కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలు, పురుగు మందుల చట్టంపై వివరించారు. రైతులు విత్తనాలు, పురుగు మందుల వల్ల నష్టపోతే ఏ విధంగా పరిహారం పొందాలో వివరించారు. రైతులు పంటమార్పిడి, నేలను సారవంతం చేసుకోవడం, అధిక దిగుబడులు సాధించడంపై ఏఓ రామకృష్ణ అవగాహన కల్పించారు. అనంతరం ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు పరిశీలించారు. ఏఈఓ శ్వేత, ఎఫ్‌బీఓ సంఘం సీఈఓ దశరథ్‌నాయక్, డైరెక్టర్లు అనిల్‌నాయక్, మల్లేష్, కమలానాయక్, రాజునాయక్, వెంకట్ పాల్గొన్నారు.


వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న న్యాయసేవా ప్రతినిధులు

ఆంజనేయస్వామి రథోత్సవం

ధన్వాడ: మండలంలోని గోటూర్‌లో శుక్రవారం వీరాంజనేయస్వామి రథోత్సవం ఉత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి జల్దిబిందెతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారి విగ్రహాన్ని రథంలో ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా రథోత్సవం ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రికి అఖండ భజన నిర్వహించారు.



విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

ఊట్కూరు: కళాశాలలో చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని డీఐఈఓ సుదర్శన్ కోరారు. ఊట్కూరులోని ప్రభుత్వ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. కళాశాలలో రికార్డులను పరిశీలించి అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో అన్ని గ్రూపుల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులు అయ్యే విధంగా అధ్యాపకులు ఇప్పటి నుంచే ప్రత్యేక తరగతులు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. సమావేశంలో సత్యనారాయణ, బసవయ్య, మంజునాథ్, కల్పన, మహేష్, సరిత తదితరులు పాల్గొన్నారు.


అధ్యాపకులతో మాట్లాడుతున్న డీఐఈఓ సుదర్శన్

వరి కొయ్యలను కాల్చొద్దు

దామరగిద్ద: వరి కొయ్యను కాల్చడం ద్వారా నేలలో పంటలకు మేలు చేసే అవశేషాలు, ఖనిజలవణాలు నశిస్తాయని మండల వ్యవసాయ అధికారి మణిచందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంసాన్‌పల్లి తదితర గ్రామాల్లో వరి కోత కోసిన పంట భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా గాలి కాలుష్యం జరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందన్నారు. గడ్డిని నేలలోనే కలియదున్నడం వల్ల అది కుళ్లి ఎరువుగా మారుతుందన్నారు. నేలలో సేంద్రియ కర్బన శాతం పెరిగి పంట దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. పంట సాగుకు పది రోజుల ముందు నేలలో వ్యర్థాలను పరిచి నీరు అందించాలని, ఎకరాలకు 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ చల్లితే పంట వ్యర్థాలు కుళ్లిపోయి ఎరువుగా మారుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ గోపాల్, స్థానిక రైతులు పాల్గొన్నారు.


కంసాన్‌పల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ మణిచందర్

క్లుప్తంగా

సీఎం కప్ ఏర్పాట్లపై సమీక్ష

కోస్గి రూరల్: సీఎం కప్ పోటీల నిర్వహణపై మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీఓ శశిధర్ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలను నిర్వహించేందుకు కమిటీలను నియమించామన్నారు. ఈ నెల 7, 8న గ్రామీణ స్థాయిలో, 10, 11, 12 తేదీల్లో మండల స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రాక

ధన్వాడ: మండలంలోని గున్ముక్ల గ్రామంలో శనివారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరహరి తెలిపారు. గున్ముక్లలో కడపరాయుడు ఆలయం వద్ద నిర్మించిన చేసిన సీసీ రోడ్డు, జిల్లాపరిషత్ పాఠశాలలో సీఎం కప్ పోటీలు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యకర్తలు, గ్రామస్తులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేయాలి

మరికల్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బిల్లును అమలు చేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రవర్తి డిమాండ్ చేశారు. మరికల్‌లో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి నివాళ్లులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఏ, బీ, సీ, డీ ఎస్సీ వర్గీకరణ కోసం అమలు చేసిన చట్టంతో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. కార్యక్రమంలో నరసింహ, రామచంద్రయ్య, మధు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

హిందువులపై దాడులు అనైతికం



ఊట్కూరు: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను శుక్రవారం నిడుగుర్తి సాయి భక్తులు ఖండించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సేవలందిస్తున్న ఇస్కాన్ సంస్థ స్వామిజీలను బంగ్లాదేశ్‌లో అరెస్ట్ చేయడం తగదని మండిపడ్డారు. బంగ్లాదేశ్‌లో దేవాలయాలపై అన్యమతస్తులు దాడులు చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాజు, రమేష్, వెంకటప్ప, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఆలయ భూమిని రక్షించాలని వినతి

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని సంతభూమి, వేణుగోపాలస్వామి ఆలయ భూమిని కాపాడాలంటూ హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజావాణిలో శుక్రవారం ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యుడు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి వినతి పత్రం అందజేశారు. మండలంలోని సంతకు కేటాయించిన స్థలం, అదేవిధంగా వేణుగోపాల స్వామి ఆలయ భూమిని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

ప్రకృతిని కాపాడుకుందాం

మాగనూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్త్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లన్నింటిలో ఒక చెట్టుని ఎన్నుకొని తల్లి చెట్టుగా శుక్రవారం ఆవిష్కరిస్తూ పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్సు హెచ్‌ఎం రాఘవేంద్రచారి మాట్లాడుతూ.. చెట్లు ప్రకృతి అందాలను పెంచడమే కాకుండా నేల పటుత్వాన్ని పెంచుతాయన్నారు. భూసారాన్ని కాపాడడంతో పాటు వ్యవసాయంలోనూ చెట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. చెట్ల నుంచి పండ్లు, కలప, పువ్వులు లభించడమే కాదు.. మానవాళి జీవనానికి అవసరం అయిన ఆక్సిజన్‌ను కూడా ఇస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఉష్ణోగ్రత నియంత్రణ, సౌండ్ పొల్యూషన్ తగ్గింపుతో పాటు ఒక పెద్ద చెట్టు 10 ఎయిర్ కండిషనింగ్ యూనిట్లకు సమానమని తెలిపారు. అనంతరం ప్రకృతి ప్రతిజ్ఞ చేయించాది. కార్యక్రమంలో రాకేష్ శర్మ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.


మాగనూర్ పాఠశాలలో ప్రకృతి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయ బృందం

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మాగనూర్ ఇన్‌చార్జ్ ఎంపీఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని అమ్మపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి రోజు వంట గదిలోని సరకులను పరిశీలించి, విద్యార్థులకు ఎప్పటికప్పుడు తాజా కూరగాయలతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పాఠ్యంశాలపై ప్రశ్నలు వేసి వారి నుంచి జవాబులు రాబట్టారు.


అమ్మపల్లి పాఠశాలలో..

మహిళలకు అండగా షీ టీం


సింగారంలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నారాయణపేట రూరల్: మహిళలకు అండగా షీ టీం పోలీసులు ఉన్నారని కానిస్టేబుల్ బాలరాజు అన్నారు. మండలంలోని సింగారం సమీపంలోని ద్వారక పాఠశాలలో శుక్రవారం మహిళల భద్రత, షీ టీంల పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, నేరాలు అరికట్టేందుకు షీ టీం పనిచేస్తుందన్నారు. విద్యార్థినులు వేధింపులకు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌కు గురైతే వెంటనే డయల్ 100, షీ టీం సెల్ 87126 70398 ను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఇలాంటి పరిస్థితుల్లో అధైర్య పడకుండా, తొందరపాటు నిర్ణయాలతో ప్రాణాలు తీసుకునే పనులు చేయొద్దని కోరారు. చిన్నారులు, బాలికలను అక్రమంగా రవాణాను అరికట్టేందుకు ఏహెచ్‌టీయూ పనిచేస్తుందని, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు తదితర వాటి నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే భరోసా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో షీ టీం సిబ్బంది, భరోసా కేంద్రం నిర్వాహకులు దేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన



మరికల్: జీఓ 317 వచ్చి మూడేళ్లయిన సందర్భంగా శుక్రవారం మరికల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ జీఓ కారణంగా తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యాయులు సునీత, శ్రీనివాసులు, భారతి, అనిత, రాఘవేందర్, అజీమ్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు సహకరించాలి



మరికల్: నారాయణపేట వీఆర్‌కు బదిలీపై వెళ్లిన స్థానిక ఎస్‌ఐ మురళీని కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సన్మానించారు. అలాగే నాగర్‌కర్నూల్ నుంచి మరికల్‌కు బదిలీపై వస్తున్న ఎస్‌ఐ రామును సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రత విషయంలో పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రాజు, అంజిరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

గజ్జలమ్మ ఆలయ గడప ప్రతిష్ఠాపన

మరికల్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గజ్జలమ్మ ఆలయ గడప ప్రతిష్ఠాపన పూజలను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. వేముల సుందరయ్యశర్మ గడప ముహూర్తానికి సంబంధించిన పూజలను భక్తులతో చేయించారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, కొండప్ప, కుర్మన్న, మొగులప్ప, రాములు, శ్రీను, సూర్యమోహన్‌రెడ్డి, బసంత్, కృష్ణయ్య, హరీశ్, రామకృష్ణ, రామస్వామి, సత్యన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులందరికీ లేబర్ కార్డులు ఉండాలి



మరికల్: ఎలక్ట్రీషియన్ కార్మికులందరికీ లేబర్ కార్డులు ఉందించాలని కేకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. మరికల్‌లో శుక్రవారం ఎలక్ట్రీషియన్ కార్మికులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రీషియన్ వృత్తిలో పని చేస్తున్న వారందరూ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దీంతో పాటు వైర్‌మెన్ సర్టిఫికెట్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ఎలక్ట్రీషియన్ వృత్తి చాలా క్లిష్టమైన పని కావడంతో జాగ్రత్తగా పని చేయాలని, ప్రతి ఒక్కరికీ లేబర్ కార్డు ఉంటే ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్లు రాజేశ్వర్‌రెడ్డి, మాకం శ్రీనివాస్, చంద్రారెడ్డి, రవి, వెంకటేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కోస్గి: మండలంలోని నాచారం కేజీబీవీలో ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టు భర్తీ కోసం నోటిఫికేషన్ వెలువడిందని, అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఓ స్వాతి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థానికతతో పాటు బీపెడ్ చేసిన అభ్యర్థులు సంబంధిత విద్యా ధృవీకరణ పత్రాలతో ఈ నెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుంచి మార్చి 2025 వరకు పని చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను నాచారం కేజీబీవీలో అందజేయాలని కోరారు. ఇతర వివరాలకు ఎస్‌ఓను 63017 80349 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

‘పార్టీలో చీలికలు తెస్తే సహించేది లేదు’

ఆత్మకూర్: ఎన్నో అవమానలాలు భరించి, నష్టపోయినా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉండడంతోనే ఎమ్మెల్యేగా అవకాశం లభించిందని, పార్టీలో చీలికలు చేసేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం రాత్రి ఆత్మకూర్‌లో యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి కృషి ఫలితంగానే తనకు ఎమ్మెల్యే పదవి వచ్చిందని, ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటానన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన వేణుగౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్లా, అమరచింత, ఆత్మకూర్ మండలాల అధ్యక్షులుగా ఎన్నికైన శరత్‌రెడ్డి, వంశీ ని సత్కరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్, నాయకులు అయూబ్‌ఖాన్, బాలకిష్టన్న, గంగాధర్‌గౌడ్, మణివర్ధన్‌రెడ్డి, గంగ, నాగేష్, రఫీఖ్, రమేష్, షఫీర్, అరుణ్ పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు చూపండి సారూ..


ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో గోడు వెల్లబోసుకుంటున్న లబ్ధిదారులు

అమరచింత: దుంపాయికుంటలో తమకు ఇచ్చిన ఇంటి పట్టాల ప్రకారంగా రెండేళ్లుగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్న లబ్ధిదారులకు ఇకనైనా ఇంటి స్థలాలు చూపాలంటూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ 22 ఏళ్ల క్రితం పట్టణంలోని దుంపాయికుంటలో ఇంటి స్థలాలు లేని 400 మంది పేదలకు ప్రభుత్వం ఇంటి పట్టాలను మంజూరు చేసిందన్నారు. ఇప్పటి వరకు పట్టాల ప్రకారం ఇంటి స్థలాన్ని చూపకపోవడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించినా పట్టించుకోలేక పోయారన్నారు. దీంతో లబ్ధిదారులకు బాసటగా రెండేళ్ల కిందట సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెల పోరాటం నిర్వహించగా లబ్ధిదారులు సొంత ఖర్చులతో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అక్కడే ఉన్న తహసీల్దార్‌ను పిలిచి వారం రోజుల వ్యవధిలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలను పంపిణీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, అజయ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



కోయిల్‌కొండ: కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు ఎంఈఓ వెంకటాజీకి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 10వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు వారు నోటీసు ఇచ్చారు. ఆసంఘం జిల్లా అధ్యక్షుడు హర్షకుమార్, కార్యదర్శి శంకర్‌యాదవ్, సీఆర్‌పి వెంకటేష్, శ్రీవాణి, మంజులా, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

హన్వాడ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దర్పల్లి గ్రామంలో పీఎం విశ్వకర్మ పథకం క్రింద ఎంపికైన లబ్ధిదారులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.10లక్షల పోస్టల్ బీమాను చేయించారు. బీజేపీ నాయకులు రఘు రాంలుగౌడ్, గోపాల్, వెంకటయ్య, కిష్టయ్య, సురేందర్‌గౌడ్ మధు, గోవర్దన్, వెంకటేష్ , చందు, శేఖర్ పాల్గొన్నారు.



మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
నారాయణపేట జి. వెంకటేష్ గౌడ్ - 96666 52077
మక్తల్ [illegible] - 83099 46853
కోస్గి కె. రమేష్ - 99486 98552

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:
యాడ్స్ మేనేజర్ 9951602829
జావిద్: 90109 62007